వద్దన్నా వినరే!



వరంగల్ జాతీయ రహదారి పక్కన పెరిగిన కోనోకార్పస్ చెట్లు

- ఇష్టానుసారంగా కోనోకార్పస్ మొక్కల పెంపకం
- తొలగించాలని పలువురి డిమాండ్
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- నిషేధించాలంటున్న వైద్య నిపుణులు

ఘట్‌కేసర్: చూసేందుకు పచ్చగా ఉన్న నిలువ నీడ వ్వదు.. తినడానికి పండ్లనూ ఇవ్వదు. కానీ తక్కువ వ్యయంతో పెంచే వెసులుబాటు ఉండటంతో వీటికి అధిక ప్రాధానతను ఇస్తున్నారు. రోడ్ల పక్కన, డివైడర్ల మధ్య, వెంచర్లు, ఓఆర్ఆర్‌పై వీటిని విరివిగా పెంచుతున్నారు. చాలా దేశాలు వీటిని నిషేధించిన అధికారుల నిర్లక్ష్యంతో జిల్లాలో యథేచ్ఛగా నాటుతున్న కోనోకార్పస్ మొక్కల పెంపకంపై ప్రత్యేక కథనం.

విదేశాల నుంచి దిగుమతి...

విదేశాల నుంచి దిగుమతైన కోనోకార్పస్ మొక్కలు సులభంగా పెరుగుతుండటంతో ప్రైవేటు నర్సరీలు సైతం అందుబాటులోకి తీసుకొచ్చారు. 3–4 ఏళ్ల క్రితం నాటిన మొక్కలు నేడు వృక్షాలయ్యాయి. కానీ ఈ మొక్కలతో అనారోగ్యానికి గురౌతారని, వైద్యులు హెచ్చరిస్తున్న పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. సంరక్షణ చర్యలు లేకుండానే పెరగడంతో గతంలో హరితహారంలో గ్రామాల్లో నాటేందుకు వీటినే ఎంచుకున్నారు.

కనువిందు చాటున కలవరం..

అందంగా కనిపించే ఈ చెట్లతో కష్టాలు తెచ్చుకుంటున్నాం. అవి పెరిగి వృక్షాలైన వీటి ద్వారా ఆక్సిజన్ లభించదని పలువురు అభిప్రాయపడుతున్నారు. వీటి వేర్లతో ఇళ్ల పునాదులు, కేబుళ్లు, డ్రైనేజీ పైపులు ధ్వంసం అవుతాయని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. ఈ మొక్కలు నాటడాన్ని 4 ఏళ్ల క్రితం ప్రభుత్వం నియంత్రించిన ప్రైవేటు వెంచర్లలో నాటడం ఆగడం లేదు. అధికారులు స్పందించి మంచి వాతావరణం కోసం కోనోకార్పస్ మొక్కలు నాటకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుకోవాలని కోరుతున్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి..



పర్యావరణానికి ముప్పు తీసుకొస్తున్న కోనోకార్పస్ మొక్కలను పూర్తిగా నిషేధించాలి. సమస్యలు సృష్టించి, ఆరోగ్యానికి చేటు కలిగించే ఈ మొక్కలను నాటడం సమంజసం కాదు. ఈ మొక్కలు నాటకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

– సుధాకర్‌రెడ్డి, బొక్కొనిగూడ

ఉపయోగం లేని మొక్కలు



మనుషులు, ఇతర జీవరాశులకు కోనోకార్పస్ మొక్కలతో ఒరిగేదేమీ లేదు. ఈ మొక్కలతో పర్యావరణానికి చేటు కలుగుతుంది. లాభం లేని మొక్కలను పెంచడం సరికాదు. పర్యావరణానికి మేలు చేసే మన మొక్కలు చాలా ఉన్నాయి.

– జంగయ్యయాదవ్, ఘట్‌కేసర్

మానవాళికి సమస్యలు తప్పవు



కోనోకార్పస్ మొక్కలతో పర్యావరణం దెబ్బతింటుంది. ఈ మొక్కలు నాటడం కొనసాగితే మానవవాళిళి సమస్యలు తప్పవు. వైద్యులు, పర్యావరణవేత్తల సలహాలు, సూచనలను పాటించాలి.

–వివేక్ భార్గవ, వైద్యులు ఘట్‌కేసర్

హష్ ఆయిల్ పట్టివేత



పోలీసుల అదుపులో నిందితులు

మేడ్చల్: అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను పోలీసులు తనిఖీ చేయగా.. వారి వద్ద ఎండు గంజాయి, హష్ ఆయిల్ బయటపడింది. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని చెక్‌పోస్ట్ వద్ద రూట్ వాచ్ చేస్తుండగా.. బాలానగర్‌కు చెందిన జనం మహేష్‌బాబు, మచ్చ బోల్లారంకు చెందిన నరేందర్, కూకట్‌పల్లికి చెందిన క్రిస్టో పి.ఫిలిప్ యాప్రాల్‌కు చెందిన షాజీ జార్జ్‌లు అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. నలుగురు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఎండు గంజాయిని కొనుగోలు చేసి నగరంలోని కొంపల్లి, మేడ్చల్ తదితర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. నిందితుల నుంచి 255 గ్రాముల హష్ ఆయిల్, 475 గ్రాముల ఎండు గంజా యి, 4 సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ నవనీత, ఎస్సై వెంకట్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బాలకార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు చందన

సాక్షి,సిటీబ్యూరో: ఆపరేషన్ ముస్కాన్–11లో భాగంగా బాల కార్మికులు లేని మేడ్చల్ జిల్లాగా ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు చందన అన్నారు. మంగళవారం జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ హాల్‌లో 'ఆపరేషన్ ముస్కాన్ –11' సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో బాలకార్మికులుగా పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా బాలల కమిషన్ సభ్యురాలు సరిత తెలిపారు.

పిల్లల భవిష్యత్తు బాధ్యత అందరిదీ..

పిల్లల ముఖాల్లో చిరునవ్వులే కాకుండా వారికి బంగారు భవిష్యత్తును అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పారిశ్రామిక వాడల్లో బాల కార్మికులు పనిచేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

జిల్లాలో 10 సంరక్షణ కేంద్రాలు..

చైల్డ్ లేబర్, రవాణాకు గురౌతున్నవారు, అనాథ బాల, బాలికలు ఉన్నారని, జిల్లాలో 10 సంరక్షణ కేంద్రాలు ఉన్నాయని, వాటి వివరాలు మిషన్ వాత్సల్య పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా జిల్లాలోని జవహర్‌నగర్, సూరారం లాంటి ప్రాంతాలపై దృష్టి పెట్టాలన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ రాజారెడ్డి మాట్లాడుతూ.. జులైలో రక్షించిన పిల్లల కోసం 24/7 అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.



కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు చందన, కలెక్టర్ మను చౌదరి

☛ జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ.. బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న పిల్లలు, అనాథలు, వదిలేయబడిన పిల్లలను రక్షించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచాలన్నారు. పారిశ్రామిక వాడలు, ఇతరత్రా పని ప్రాంతాల్లో బాల కార్మికుల కనిపిస్తే వెంటనే 1098, 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు ఉమా గౌరీ, విజయ్‌కుమారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు రామ్మోహన్, కో– ఆర్డినేటర్ తిరుమలదేవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పోలీస్ అధికారులు, మల్కాజిగిరి ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మల్లాపూర్: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మల్లాపూర్ కొండిన్య భవన్‌లో అవని వారధి చారిటబుల్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ సంయుక్తాధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వైద్యులు అవసరమైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, టస్ట్ చైర్మన్ నర్సింగ్‌గౌడ్, యశోద ఆసుపత్రి వైద్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

నాలాపై స్లాబ్ నిర్మాణాన్ని విరమించుకోవాలి



డీసీని కలిసిన బాలసరస్వతీనగర్ కాలనీవాసులు

మల్కాజిగిరి: సర్దార్ పటేల్‌నగర్‌లోని వరద నీటి నాలాపై స్లాబ్ నిర్మాణం విరమించుకోవాలని కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కాలనీలో ప్రజలు ముంపునకు గురికాకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. వరదనీటి నాలాపై కప్పు లేకుండా ఉంటేనే నీరు సాఫీగా వెళ్లేందుకు ఆస్కారం ఉంటుందని, లేదంటే వరద తాకిడితో ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే పనులు నిలిపివేయాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరామన్నారు. ఇంజనీరింగ్ విభాగం ఈఈ, డీఈతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కమల్, శ్రీకాంత్, జాకబ్, శ్రీధర్‌రెడ్డి, పుష్పమ్మ, అనిత, లలిత తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఘట్‌కేసర్: మరమ్మతుల కారణంగా 11 కేవీ చందుపట్లగూడ, 11 కేవీ ఏదులాబాద్ వ్యవసాయ ఫీడర్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఘట్‌కేసర్ ఏఈ యశ్వంతకుమార్ తెలిపారు. ఉదయం 10.00 నుంచి ఒంటి గంట వరకు, 11 కేవీ ఏదులాబాద్ వ్యవసాయ ఫీడర్ పరిధిలోని చందుపట్లగూడ, ఏదులాబాద్, పోతరాజుగూడ, కొత్తగూడలో పంట పొలాలకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు

కీసర: కీసరలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల డిగ్రీ మహిళా కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వనజాత ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పీజీ సబ్జెక్ట్‌లో 55 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని, బోధనలో అనుభవంతో పాటు యూజీసీ సెట్, సెట్ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. జూలై 3న ఉదయం 11 గంటల వరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఇంటర్వ్యూకు హాజరు కావాలి. మరిన్ని వివరాలకు 7680941485.

మొక్కలు నాటిన అధికారులు



సాక్షి,సిటీబ్యూరో: కెనరాబ్యాంక్ 120వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో మేడ్చల్ ఐడీఓసీ ప్రాంగణంలో ప్రాణవాయువును ఇచ్చే మొక్కలతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను సిబ్బంది నాటారు. జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి వినోద్‌కుమార్, పారిజాతం, దివాకర్, సంతోష్ కుమార్, రెవెన్యూ స్పోర్ట్స్, లీడ్‌బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ వారాంతరం వరకు మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు.

కార్పొరేటర్ పర్యటన



శక్తి గణేష్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ శక్తి గణేష్‌నగర్‌లో మంగళవారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణ, అంతర్గత రోడ్లను వేయాలని అధికారులతో చర్చించారు. అనంతరం సింహ వారాహి అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చనలు చేశారు. ఏఈ రవళి, ప్రభాకర్, ఎలక్ట్రికల్ ఏఈ స్రవంతి, జలమండలి అధికారి రమేష్, నాయకులు బొబ్బిలి సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీశైలంయాదవ్, నవీన్, కొండయ్య, వెంకటేష్, కాలనీవాసులు సంతోష్‌రెడ్డి, శ్రీధర్‌రావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

సీఆర్‌పీఎఫ్ డీఐజీపీ డాక్టర్ వీర్రాజు



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని సీఆర్‌పీఎఫ్ స్కూల్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఆర్‌పీఎఫ్ డీఐజీపీ డాక్టర్ వీర్రాజు హాజరై వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. జాతీయస్థాయి త్రోబాల్ అథ్లెటిక్స్‌లో విజేతలైన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ అపర్ణ, వైస్ ప్రిన్సిపాల్ హరిశంకర్, హెడ్ మిసెస్ ఆశాజీ, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ఉపాధ్యాయ, సీనియర్ ఉపాధ్యాయులు సబీనా, నవనీత, వెంకటరాజు, గోపాలకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

మేడ్చల్: ఈనెల 9న కార్మిక సంఘాలు నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె వాల్‌పోస్టర్‌ను మేడ్చల్‌లో సీఐటీయూ నాయకులు మంగళవారం విడుదల చేశారు. ఈనెల 9న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు. సీఐటీయు జిల్లా కార్యదర్శులు అశోక్, చంద్రశేఖర్, మండల నాయకులు నరేష్, దేవేందర్, సుధాకర్, నర్సింహ్మా, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా డాక్టర్స్ డే



సీఎంఆర్ మెడికల్ కళాశాలలో జరిగిన వేడుకల్లో వైద్య విద్యార్థులు

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సీఎంఆర్ మెడికల్ కళాశాలలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైద్యులు, వైద్య విద్యార్థులతో కలిసి చైర్మన్ గోపాల్‌రెడ్డి కేక్ కట్ చేసి వైద్యులను అభినందించారు. వైద్యులు దేవుడితో సమానమని, కోవిడ్ సమయంలో అందరికీ అర్థమైందని తెలిపారు. డీన్ వెంకటరమణయ్య, సూపరింటెండెంట్ మోహన్‌రెడ్డి, రాజారావు, సీఈఓ మనోజ్‌కుమార్ బోస్, మేనేజర్ దుర్గాప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే వంతెన బాధితులతో ఆర్డీఓ సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి

ఘట్‌కేసర్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన రైల్వే వంతెన బాధితులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టును ఆశ్రయించిన 11 మంది బాధితులతో మాట్లాడారు. ప్రస్తుత చట్టం ప్రకారం టీడీఆర్ కింద భూమిని అప్పగించాలని కోరారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్, టీపీఓకు ఆదేశాలు ఇచ్చామన్నారు. భూమిని అప్పగించి వంతెన పూర్తికావడానికి సహకరించాలని బాధితులను కోరారు. మరి కొంత సమయం కావాలని బాధితులు కోరారు. తహసీల్దార్ రజిని, నాయబ్ తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేష్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావనీజంగయ్య, మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్, జంగయ్యయాదవ్, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, అరుణ, సత్యనారాయణ, వెంకటేష్, శివప్రదీప్‌రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ప్రాణం వెనుక ఓ వైద్యుడి సేవ

మేడ్చల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరీ



సాక్షి,సిటీబ్యూరో: ప్రతి ప్రాణం వెనుక ఓ వైద్యుని సేవ ఉంటుందని వారి నిస్వార్థ కృషికి మనం ఎల్లప్పుడూ.. రుణపడి ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరీ అన్నారు. జాతీయ వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల్లో సేవలందిస్తున్న వైద్యుల కృషి అభినందనీయమన్నారు. డా. బీసీరాయ్ చూపిన సేవా మార్గం వైద్యులకు ఆదర్శమన్నారు. ఉప జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు డా. శోభారాణి, సత్యవతి, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు శ్రీదేవి, మల్లేశ్వరి, గీత, చంద్రకళ, కౌశిక్, వినోద్, ఆరోగ్య సిబ్బంది, డీఎంహెచ్‌వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నియంత్రణపై స్కూళ్లల్లో అవగాహన



అల్వాల్: జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆదేశానుసారం అల్వాల్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వర్షాకాలంలో దోమల ద్వారా వచ్చే వ్యాధులు, దోమల బెడదను నియంత్రించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి మంగళవారం, శుక్రవారం పాఠశాలలో శనివారం కళాశాలల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తామన్నారు. అనంతరం అల్వాల్ సర్కిల్ పరిధిలోని కొత్త చెరువు, చిన్నరాయుని చెరువు, మోదుకులకుంట చెరువుల్లో దోమల లార్వాలను నియంత్రించేందుకు ఆయిల్‌బాల్స్ వేశారు. అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ అనిల్‌కుమార్, సూపర్‌వైజర్లు గణేష్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

అల్వాల్: దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి శోభారాణి అన్నారు. మంగళవారం వినాయక్‌నగర్‌లో మల్కాజిగిరి సెక్టార్ అంగన్‌వాడీ యూనియన్ సమావేశం నిర్వహించి దేశవ్యాప్త సమ్మె వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వేగవంతంగా అమలు చేస్తుందని ఆరోపించారు. దీనిలో భాగంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చిందన్నారు. ఐసీడీఎస్‌లో పనిచేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణ, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు భాగ్యరేఖ, శ్రీదేవి, రాణి, టీచర్లు తదితరులున్నారు.

కుషాయిగూడ: ఈనెల 9న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సురాన చౌరస్తాలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటియూ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, శ్రీనివాసులు, శంకర్‌రావు, ప్రవీణ్, శ్రీనివాస్, మణికంత, బాలరాజు, రవీందర్ పాల్గొన్నారు.

ఉప్పల్: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ.. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, బీఆర్‌టీయూ సంఘాల ప్రతినిధులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. వెంకన్న, జంగయ్య, లాలు కృష్ణ, గంగారాం, ఉర్మిళ, ఆంజనేయులు పాల్గొన్నారు.

వీధి దీపాల ఏర్పాటు

పోచారం: ముత్వెల్లిగూడలోని హిల్స్ వ్యూ కాలనీలో వీధిదీపాలను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, కాలనీ అధ్యక్షుడు చిట్టిరెడ్డి భరత్‌రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. మౌలిక వసతుల కల్పనకు స్థానిక సంస్థలు కృషి చేయాలని, అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం సమకూర్చాలని కోరారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కాలనీలో వీధి దీపాలతో పాటు ఆటోమేటిక్ 'ఆన్ ఆఫ్ సిస్టమ్'ను ఏర్పాటు చేశామన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



చీర్యాలలో అవగాహన కల్పిస్తున్న కమిషనర్ వెంకట్‌రెడ్డి

కీసర: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి అన్నారు. 100 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం చీర్యాలలోని పలు కాలనీలో డెంగీ, మలేరియా సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఇంటింటికి తడి,పొడి వ్యర్థాలపై అవగాహన, వీధి, పెంపుడు కుక్కలపై ఏబీసీ ప్రచారం చేశారు. పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించారు. అనంతరం ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



విద్యార్థులతో 'యూత్ ఫర్ సేవా' మేనేజర్ అరవింద్

ఘట్‌కేసర్: యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో పట్టణంలోని జెడ్పీ బాలుర పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ బీజేపీ మాజీ అధ్యక్షుడు హనుమాన్ మాట్లాడుతూ.. పేద విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచి ప్రోత్సహించడానికి 'యూత్ ఫర్ సేవా' ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. పీడీ శ్రీరాములు, యూత్ ఫర్ సేవా హైదరాబాద్ చాప్టర్ మేనేజర్ అరవింద్, శ్రీశైలం, జనార్దన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మర్యాద పూర్వక కలయిక



కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న కమిషనర్ వెంకట్‌రెడ్డి

కీసర: దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తాలను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి, రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్: ఆసక్తి కలిగిన నిరుపేద ప్రభుత్వ విద్యార్థులకు అండగా ఉంటామని, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధురా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తూ.. ఎంతో మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దామన్నారు. పదోతరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసినట్లు తెలిపారు. ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. బన్నాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'ఎప్‌సెట్' కౌన్సెలింగ్.. సర్టిఫికెట్ల పరిశీలన

రామంతాపూర్ : రాష్ట్రంలో ఇటీవల ఇంజినీరింగ్ ఫార్మసీ అగ్రికల్చరల్ ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా మంగళవారం రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 710 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సెలింగ్ హెల్ప్ డెస్క్ కో– ఆర్డినేటర్ ప్రిన్సిపాల్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. సర్టిఫికెట్ల పరిశీలన ఈనెల 8 వరకు కొనసాగుతుందని తెలిపారు.